## రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29**

రాళ్లపాడు ప్రాజెక్టును ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం సందర్శించారు. కుడి కాలువ గేటు మరమ్మతులకు సంబంధించిన పలు అంశాలను ఆయన ఇంజనీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రాళ్లపాడు కుడికాలువ గేటు రెండు అడుగులకు పైగా లేచి ఉన్నదని, పూర్తిస్థాయిలో దీనికి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, ఇంజనీరింగ్ బాధ్యులు తెలిపారు. నీరు యధావిధిగా రైతులకు అందిస్తామని వారు ఇంటూరి నాగేశ్వరరావు కి వివరించారు. నీటి సరఫరా విషయమై ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు.. రైతులకు పరిపూర్ణముగా నీటిని సరఫరా చేయడంలో రాజీ పడబోమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా చెప్పారు రాళ్లపాడు కు సంబంధించిన మిగతా గేట్లుకు కూడా సర్వీసింగ్ త్వరితగతిన చేయాలని ఎమ్మెల్యే ఇంజనీర్లకు సూచించారు.

## హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు





**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29:**

కావలి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్ లో కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన పొడపాటి అశోక్ ఆహ్వానం మేరకు బొండం బాబాయ్ పలావ్ బిర్యాని హోటల్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి లు ప్రారంభించారు. అనంతరం కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని నిర్వహణలకు తెలియజేశారు.. అశోక్ ప్రారంభించిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు , దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

## యాదవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం

***యాదవ ఉద్యోగుల ఐక్యంగా సంఘ అభివృద్ధి కి కృషి చేయాలి***

***ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించి ప్రోత్సహించాలి***

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 29**

యాదవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రవికాంత్, గౌరవ సలహాదారులు ఓ. వెంకటయ్య ల ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల శ్రీనివాసులు అధ్యక్షత వహించి మాట్లాడుతూ యాదవ ఉద్యోగులు ఐక్యమత్యంగా ఉంటూ పేద యాదవ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అసోసియేషన్ ద్వారా అందించనున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రవికాంత్ మాట్లాడుతూ నూతన సభ్యత్వాన్ని యాదవ ఉద్యోగులంతా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చక్రపాణి, ట్రెజరర్ కొత్తకోట పోలయ్య, గౌరవ సలహాదారులు ఆవులరాజు, ఈశ్వరయ్య, బొర్రా. వెంకటరత్నం, చల్లా వెంకటేశ్వర్లు, గురు ప్రసాద్, గోపాలకృష్ణ, రమేష్ 6 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో నర్సిరెడ్డిని సత్కరించిన టిడిపి నాయకులు









**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29:**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి సింగపూర్ తెలుగుదేశం ఫోరం సభ్యులు చేబ్రోలు సురేంద్ర ఆహ్వానం మేరకు కందుకూరు వచ్చిన సందర్భంగా పలువురు టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధుబాబు, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీను తదితరులు నర్సిరెడ్డి తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ నుఅవమానించిన బిజెపికి టిడిపి జనసేన మద్దతు ఉపసంహరించుకోవాలి

***రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షా ను దేశ బహిష్కరణ చేయాలి***

***ప్రజాస్వామ్య వాదులందరూ ఏకతాటి పైకి వచ్చి మతోన్మాద కుట్రలను ఎదుర్కోవాలి***




**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29**

పార్లమెంట్లో బాబాసాహెబ్ అంబేద్కర్ మీద అవమానకరంగా మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా మాటలకు నిరసనగా ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజాసంఘాలు తలపెట్టిన నిరసన ర్యాలీలో ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణాజిల్లా మాజీ అధ్యక్షులు పరమేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు ద్వారా పార్లమెంట్ లో ఎంపీ గా, హోం మంత్రిగా పదవులు అనుభవిస్తున్న అమిత్ షా బాబా సాహెబ్ గురించి అవమానకరంగా మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అలాంటి ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న టిడిపి జనసేన మద్దతు ఇవ్వడం దుర్మార్గం అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ మీద అవమానకరంగా మాట్లాడినా కూడా రాష్ట్రంలో టీడీపీ వైయస్సార్సీపి జనసేన పార్టీలు ఈ విషయం మీద మాట్లాడకపోవడం చూస్తుంటే రాష్ట్రంలో ఈ మూడు పార్టీలను కేంద్రంలో ఉన్న బిజెపి కి తోక పార్టీలు అన్న ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. మన రాష్ట్రంలో ఓట్ల కోసం అంబేద్కర్ జపం చేస్తూ అధికారం కోసం కేంద్రంలో బిజెపి జపం చేస్తున్న ఈ పార్టీల ద్వంద వైఖరిని ప్రజలందరూ అర్థం చేసుకొని ఈ పార్టీలను నిలదీయవలసిందిగా ఆమ్ ఆద్మీ పార్టీ పిలుపునిస్తోంది అని అన్నారు.మొన్న పార్లమెంట్లో ప్రవేశించే సమయంలో ప్రజాస్వామ్యస్ఫూర్తి కి చిహ్నంగా ఉన్న రాజదండంకి బదులు రాచరికానికి చిహ్నం గా ఉన్న సింగోల్ దండాన్ని ఉపయోగించడం అలాగే రాజ్యాంగ ధర్మానికి బదులు సనాతన ధర్మం పాటించాలని మాట్లాడడం ఇప్పుడు ఏకంగా భారత రాజ్యాంగ నిర్మాత మీద అవహేళనగా మాట్లాడటం ఇవన్నీ కూడా రాజ్యాంగాన్ని మార్చబోతున్నారన్న దానికి సూచికలుగా మనందరం భావించాలని ఆమ్ ఆద్మీ పార్టీ చెప్పదలుచుకున్నది అని అన్నారు. శూద్రమూలాలు ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున గుర్తు చేయదలుచుకున్నది మీరందరూ కూడా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ముఖ్యమంత్రులుగా అవ్వగలిగారంటే భారత రాజ్యాంగం ద్వారానే అని గుర్తు చేస్తున్నాము అని అన్నారు. ఇప్పటికైనా టిడిపి జనసేన పార్టీలు బిజెపి పార్టీకి అమిత్ షా ని కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించే దేశ బహిష్కరణ చేయాలి అని డిమాండ్ చేయవలసిందిగా కోరుతున్నాము బీజేపీ అమిత్ షా నీ ఇంకా వెనక వేసుకొని వచ్చిన పక్షంలో బిజెపి కి మద్దతు ఉపసంహరించుకొని ప్రజాస్వామ్యవాదులు కు మద్దతుగా మీరందరూ నిలబడి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందిగా ఆమ్ ఆద్మీ పార్టీ కోరుతుంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు అరవింద్ కేజ్రివాల్ రాసిన లేఖ కు సమాధానమివ్వ వలసిందిగా కోరారు.



## బిటిఏ రాష్ట్ర నేత దార్ల నరసింహం మృతి బహుజనోద్యమానికి తీరని లోటు

***బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్***






**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29**

అంబేద్కర్ వాది, బుద్ధిస్ట్, బి టి ఏ రాష్ట్ర నేత దార్ల నరసింహం అకాల మరణం బహుజనోద్యమానికి తీరని లోటు అని బి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ అన్నారు. ఆదివారం కందుకూరు శ్రీనగర్ కాలనీలో జరిగిన దార్ల నరసింహం సంస్మరణ సభలో చిట్టేటి రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, బహుజనుల రాజ్యాంగ హక్కుల సాధన కోసం నరసింహం నిరంతరం శ్రమించారని చిట్టేటి రమేష్ కొనియాడారు.

బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్షీరాం మార్గంలో బహుజన రాజ్యాధికారం కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో దార్ల నరసింహం చురుగ్గా పాల్గొనేవాడని, ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగా బౌద్ధ ధర్మాన్ని ఆచరించిన ధన్యశీలని అన్నారు.

దార్ల నరసింహం స్మృతిలో మిత్రులు ప్రచురించిన బౌద్ధ ధర్మం పుస్తకాన్ని ప్రముఖ బుద్ధిష్టు పుల్లయ్య బోధి గాండ్ల హరిప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సభలో ఎం.ఇ.ఓ లు బండి గోవిందయ్య , మల్లికార్జున రావు, మాధవరావు , బీటీఏ నేతలు కళ్లగుంట మోహనరావు, పర్రె వెంకటరావు, పల్లం వేణుగోపాల్, ఆదినారాయణ, మాల్యాద్రి ,లక్ష్మయ్య , ప్రసాద్, మణి సుబ్బు, ఏల్చూరి మాధవరావు, మద్దిరాల మాధవరావు,వలేటి మాలకొండయ్య , వెంకట్రావు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్ బాబు, శ్రీరాములు , యరమాల జనార్ధన్, దమ్ము థామస్, గోపి, స్థానిక నాయకులు బొట్లగుంట శ్రీనివాసులు,బాలకోటయ్య, అరుణ, సభాషిణి , సుధాలక్ష్మి, ఎంఆర్ పిఎస్ నేతలు జలదంకి నరశింహారావు, దంతం రాజా తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.

# నేడుకొమరోలు కు రానున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

**నేడే కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం.**
**ముఖ్య అతిథిగా పాల్గొననున్న గిద్దలూరు**
**శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**
**రెండవ పర్యాయం మండల సర్వసభ్య సమావేశానికి**
**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.**
**ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఘన స్వాగతం**
**పలికేందుకు ఏర్పాటు చేస్తున్న టిడిపి శ్రేణులు.**



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 29**

ఈనెల 30వ తేదీ సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు రానున్నారని కొమరోలు మండల సీనియర్ టిడిపి నేత మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి తెలిపారు సోమవారం నిర్వహించనున్న కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లుగా ఆయన తెలిపారు. ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత రెండో పర్యాయంగా కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్నారు. దీనితో మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక గిద్దలూరు శాసనసభ్యులు అశోక రెడ్డి సోమవారం కొమరోలుకు రానున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన ఆరు మాసాలలోపే ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండలంలో అనేక పర్యాయాలు పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలో నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులలో భాగంగా సూరవారిపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం రైతు భరోసా కేంద్రం విలేజ్ హెల్త్ క్లినిక్ పాల కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు .ఆ తర్వాత రాజుపాలెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా సోమవారం నిర్వహించనున్న కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొననున్న గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశంలో మండల అభివృద్ధికి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించి అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పలు సూచనలు సలహాలు ఇస్తారని టిడిపి శ్రేణులు చెబుతున్నారు.

## బయోమెట్రిక్ ఆప్షన్‌ను సవరించాలి-వై పి రంగయ్య



**గిద్దలూరు, పెన్ పవర్, డిసెంబర్ 29**

క్షేత్ర స్థాయిలో పనిలో నిమగ్నమయ్యే విలేజ్ రెవిన్యూ అధికారుల అంశంలో బయోమెట్రిక్ లో ఇతరముల క్రింద ఆప్షన్ ఇవ్వాలని జిల్లా విఆర్వో సంఘ అధ్యక్షుడు వైపి రంగయ్య కోరారు. విజయవాడలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ బయోమెట్రిక్ లో అదర్ ఆప్షన్ కల్పించాలని కోరారు. గ్రేడ్ 1 గ్రేడ్ 2 వీఆర్వో లకు డి డి ఓ గా తహశీల్దార్ ను ఉంచాలని, అర్హులైన వీఆర్వోలను సీనియర్ అసిస్టెంట్ ఖాళీ పోస్టుల్లో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీ ఉన్న వీఆర్ఏ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా బూత్ లెవల్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గౌరవ వేతనం అందడంలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వారిని, మరియు ఆర్థిక మంత్రి వారి దృష్టికి పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. సంఘం చేసిన నిరంతర కృషితో, 2021 డిసెంబరు నుండి మార్చి నెల 2024 వరకు పెండింగ్ లో ఉన్న బూత్ స్థాయి అధికారుల పారితోషికం సుమారు 63 కోట్లు బడ్జెట్ విడుదల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖలో ఆమోదం పొందిందన్నారు. జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల వెంకట రామయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ బెంజిమెన్ మరియు నల్ల మేకల నాగేంద్రుడు తదితర వీఆర్వోలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన స్వామి






**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 29**

మండలంలోని సింగరబోట్లపాలెం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుండాల లక్ష్మీకాంతరెడ్డి మృతి చెందారన్న వార్త తెలుసుకొని , వెల్లటూరు గ్రామంలోని మాజీ సర్పంచ్ మన్నేం రమణయ్య తల్లి ఇటీవల మరణ వార్తలను తెలుసుకొని ఆయా గ్రామాలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పర్యటించి వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్ మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు మండవ మురళి కర్ణా కోటిరెడ్డి,ఉన్నం శ్రీను పిల్లి నారాయణ మండలంలోని పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిధ్యమే జీవనానికి పునాది

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి....





**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 29**

ఈ సృష్టి ఒక నాటక రంగం. సకల ప్రాణులు ఆ జీవన్ నాటకంలో పాత్రధారులు. ఏనుగు మొదలు చలి చీమదాకా. ప్రతి పాత్ర కీలకమైనది. ఏ ఒక్కటి లేకపోయినా వైవిధ్యం దెబ్బతింటుందని జనవిజ్ఞానవేధిక .రాష్ట్ర నాయకులు పి .స్వరూప రెడ్డి పేర్కొన్నారు ఆదివారం రాచర్ల స్పందన విద్యా సంస్థల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ ధరిత్రి మన సొంతం కాదు. సమస్త ప్రాణవాళికి ఆవాసం. ఇప్పటికైనా మన తప్పును తెలుసుకొని అంతరించి పోతున్న జీవజాతి పరిరక్షణకు పాటుపడుదాము. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ జీవవైవిద్యాన్ని కాపాడుకుందాం అన్నారు. మానవ జీవనశైలి కారణంగా భూతాపం పెరుగుతుందని. ఫలితంగా జీవరాశి నశించి జీవవైవిద్యం దెబ్బతింటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వార జీవవైవిద్యాన్ని కాపాడే బాధ్యత మన అందరిది అన్నారు. మనిషి లేకపోయినా ప్రకృతికి వచ్చిన నష్టము ఏమీ లేదు. ప్రకృతి లేకపోతే మనిషి లేడు. సృష్టిలో ప్రతి జీవరాశిని బతకనిద్దాం..వాటిని కాపాడుకుందాం.. అన్నారు.

## విద్యుత్ పై వైకాపా తీరును ఎండగట్టిన ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 29**

రాష్ట్రంలో విధ్వంస పాలనను సాగించి విద్యుత్ చార్జీలను ఎడాపెడా పెంచిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు, జవహర్ నగర్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు, విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు,, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలం గడవకముందే విద్యుత్యార్జీలు పెంచారని వైసీపీ నేతలు రోడ్డు ఎక్కడ విడ్డూరంగా ఉందని అన్నారు,, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు, అప్పుల బొక్క సాలు నింపేందుకు వారాల పగ్గాలు పట్టిన ఆరు నెలల కాలం సరిపోయిందని, ఇంతలో విద్యుత్ చార్జీల పెంపు వంకతో పోరుబాట అంటూ రోడ్లెక్కి నినదించడం సరైనది కాదని అన్నారు, జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని బస్టు పట్టించిందని పేర్కొన్నారు, కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు మిమ్మల్ని మీ నాయకుల్ని నమ్మే పరిస్థితిలో లేరని వైకాపా నేతల తీరుపై విమర్శలు చేశారు, తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే నాటికి నిధులు విద్యుత్ ఉన్న




రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని కుదేలు చేసింది వైకాపా ప్రభుత్వమేనని అన్నారు,, వైకాపా నేతలు చేసిన అవినీతి అరాచకాలు అన్ని బయటకు వస్తాయని ఏ ఒక్కరిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టేది ఉండదని హెచ్చరించారు,,,, ఇప్పటికే రాష్ట్రంలో పలువురు వైకాపా నేతలు ఆ పార్టీని వదిలి మరో పార్టీని ఎదుర్కొంటున్నారని చివరికి మిగిలేది ఒక్కడేనని ఆ పార్టీ నేతపై ద్వితీయ శ్రేణి నాయకుల తీరుపై విమర్శలు చేశారు,,, ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి మండల అధ్యక్షులు జవాజీ రామానుజలా రెడ్డి,, సీనియర్ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

### ఎమ్మెల్యే కందుల




**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 29**

మార్కాపురం ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన నిర్వహించారు ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా శ్రీ కందులనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందనిఅన్నారు.ఉపాధ్యాయులు ప్రభుత్వవిద్యారంగంబలోపేతానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వం యొక్క చర్యల వలన ఆర్థిక రంగంతీవ్రఒడిదుడుకులను ఎదుర్కొంటుందని, అయినా విద్యారంగంఅభివృద్ధికిప్రభుత్వంకట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ బడికి వచ్చే విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరారు. మార్కాపురం ను సస్యశ్యామలం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మార్కాపురం లో యుటిఎఫ్ వ్యవస్థాపకులు దాచురి రామిరెడ్డి పేరుతో విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కాపురంలో ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపాధ్యాయులు కూడా సహకరించాలని కోరారు. తన వంతుగా ప్రతి సంవత్సరం మార్కాపురంలో 5 మంది ఉపాధ్యాయులు గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోడపాడు ప్రభుత్వ పాఠశాల పనితీరును ప్రశంసించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య, రాచూరి రామిరెడ్డి, వెంకటస్వామి లాంటి ఉత్తమ వీరుల యొక్క కృషి ఫలితంగా యూటీఎఫ్ఏర్పడిందనితెలిపారు.మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీ బి రాందాస్ నాయక్ గారు మాట్లాడుతూ, యుటిఎఫ్ కార్యకర్తలు విద్యారంగం యొక్క అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.యుటిఎఫ్ అధ్యక్షులు హైగారుమాట్లాడుతూ..%ృఆఐ% ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగాగత50సంవత్సరాలలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథులుగా–శ్రీయుత కందుల నారాయణ రెడ్డి శాసనసభ్యులు, మార్కాపురం. వెంకట రెడ్డి, రామయ్య రిటైర్డ్. వెంకటేశ్వర రెడ్డి, స్పెషల్ కాంట్రాక్టర్– ప్రేమమ్మ, ఝాన్సీ పాల్ హైమావతి లీనా కేఫీరా, టీచర్ అన్నోజీ రావు, రిటైర్డ్ టీచర్ వెంకటరెడ్డి, రిటైర్ టీచర్ తదితరులును మండల శాఖ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వర్ణోత్సవాల సందర్భంగా జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరాములు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్చలమయ్య, జిల్లా కుటుంబ సంక్షేమ పథక కన్వీనర్ పాపయ్య, కాశిరెడ్డి మార్కాపురం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుజయరామిరెడ్డి , వినుకొండ రాజేష్ మార్కాపురం పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖరయ్య, దండా వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 29**

నూతన అక్రిడేషన్ ను వెంటనే మంజూరుచేయాలిఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు.మార్కాపురం రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం శుభ పరిణామమని,గత ప్రభుత్వం జర్నలిస్టుల ఉనికిని ప్రమాదంలో పడవేసిందని, అలాంటి విధానాలను సవరించి కూటమి ప్రభుత్వం సమాచార శాఖ మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మేలు చేసే విధంగా కొత్త జీవోను అమలుపరిచేందుకు కార్యాచరణ చేయడం జరిగిందని ఇది అభినందనీయమని ఏపీడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు అన్నారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని కానీ, ఇంతవరకు అవి అమలుపరిచే విధానంలో ఆలస్యం చోటు చేసుకుందని తద్వారా జర్నలిస్టులు కొన్ని సంక్షేమ అవకాశాలను నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన కూటమి ప్రభుత్వంపై అసహనం వ్యక్తపరిచారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా జర్నలిస్టుల సంక్షేమం పై శ్రద్ధ వహించి అక్రిడేషన్సు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు




తీసుకోవడమే కాకుండా, చనిపోయిన జర్నలిస్టుల జీవిత భాగస్వామికి వితంతువు పెన్షన్ పదివేల రూపాయలు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇంటి సైట్లు విషయంలో కూడా మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారే తప్ప కారచ్చరణ దాల్చలేదని, ఆయన అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కార విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా సీఎంఓ కార్యాలయం నుండి జర్నలిస్టులకు సమాచారం అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని సమాచారం అందించే పిఆర్వోలను ప్రభుత్వం నియమించాలని సూచించారు. అలాగే గతంలో చనిపోయిన జర్నలిస్టులకు బకాయిలు సైతం జర్నలిస్టు నీధి ఖాళీ కావడంతో పెండింగ్లో ఉన్నాయని, జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి జర్నలిస్టుల సంక్షేమ నికి చర్యలు చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎన్వి రమణ, మార్కాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి మోహన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఉపాధ్యక్షులు, షేక్ బాజీవలి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలి

– ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ, వైయస్సార్ ఎస్ యు, ఏఐవైఎఫ్ నేతలు

– డిసెంబర్ 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద పోరు దీక్ష




**కల్చరల్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిశంబర్ 29**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 3580 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజి యాదవ్, వైయస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నెలలు గడుస్తున్నా, విద్యా దీవెన, వసతి దీవెనలను, ( ఎంటిఎఫ్, ఆర్టిఎఫ్) మార్చినది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తుందని ధ్వజమెత్తారు. దీంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడి విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద గురవుతున్నారన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని, ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, యాజమాన్యాల వద్ద 7 లక్షల విద్యార్థులు సర్టిఫికెట్లు ఉన్నాయన్నారు. యాజమాన్యాల దగ్గర సర్టిఫికెట్ ఉండడం ఎవరికి ప్రయోజనమని ప్రశ్నించారు. మరో పక్కన ప్రభుత్వం యాజమాన్యాల అందరికి పూర్తిగా చెల్లిస్తాం, విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేవన్నారు. దీంతో విద్యార్థుల వద్ద నుండి కళాశాలలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నారు తప్ప, ఇటువంటి చర్యలకు పాల్పడటం లేదని విమర్శించారు. ఉన్నత విద్యారంగానికి సంబంధించి జీవో నంబర్ 77 పై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. కేవలం రియంబర్స్మెంట్ అందకపోవడం వల్ల పది లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనేపెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని,జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని అన్నారు . రెండు నెలల నడి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాల రూపంలో, నిరసనల రూపంలో విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందని వాపోయారు. డిసెంబర్ 30న విజయవాడ నగరంలో ధర్నా చౌక్ నందు జరిగే పోరు దీక్షకు విద్యార్థి లోకం పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

# 13వ.ఆర్.సి కమిటీని నియమించి అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలి



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 29**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గిద్దలూరు జోనల్ సమావేశము స్థానిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల యందు ఆదివారం జోనల్ కన్వీనర్ టి సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగినది. జోనల్ కన్వీనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన రెండు డిఏ బకాయిలు చెల్లిస్తూ వెంటనే 13వ పి.ఆర్.సి కమిటీని నియమించి అప్పటివరకు మధ్యంతర భృతి చెల్లించవలసినదిగా కోరారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఫెడరేషన్ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయవలసిందిగా కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ గా ఉన్న పీఎఫ్,ఏపీ జి ఎల్ ఐ క్లోజర్స్, లోన్స్ , సరెండర్ లీవ్ అరియర్ బిల్స్ మంజూరు చేసి చెల్లించవలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ ఫెడరేషన్ జోనల్ వ్యవస్థను ఎందుకు పెట్టింది దాని యొక్క ప్రాధాన్యతను వివరించారు. పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ మూర్తి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు , పెన్షనర్లకు రావలసినటువంటి ఆర్థికపరమైన అంశాలను సత్వరమే పరిష్కరించేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశానికి మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వి నారాయణ, ఎల్వి రమణారెడ్డి , కే దేవ ప్రకాష్ , జి శ్రీధర్ శర్మ , కే రమేష్ బాబు , సయ్యద్ దస్తగిరి , సబ్ కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ లిస్ట్ను ఢీ కొన్న స్కార్పియో వ్యక్తి మృతి





**బెస్తవారిపేట,పెన్ పవర్ డిసెంబర్ 28:**

ఎదురెదురు గా రెండు వాహనాలు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బేస్తవారిపేట మండలం పందిళ్ళపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగింది. గిద్దలూరు వైపు నుండి కంభం వైపు వస్తున్న స్కార్పియో వాహనము ఎదురుగా వస్తున్న స్కూటర్ వెనక వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతిచెందగా స్కార్పియో వాహనము ముందు భాగం నుచ్చు నుజ్జు అయింది. ప్రమాదం జరిగిన వెంటనే బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి మృతుడి వివరాలను సేకరిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియ రాకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మృతుడి ఆచూకీ తెలుపగలరు ఎస్సై రవీంద్రారెడ్డి**

బేస్తవారిపేట మండలం పందిళ్ళపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్సర్ బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి కుడిభాగం ఛాతి మీద గురవయ్య అనే పేరు పచ్చబొట్టు వేసుకొని ఉన్నాడు. మృతుడి వివరాలు ఎవరైనా గుర్తిస్తే వెంటనే బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని ఎస్సై రవీంద్రారెడ్డి కోరారు. ఎవరైనా మృతుడి వివరాలు తెలిస్తే బెస్ట్ వారి పేట పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఏసీ కులాల జాబితాను

# ప్రతి ఒక్కరూ పరిశీలించుకోండి

**పెన్ పవర్, కంభం డిసెంబర్ 29**

సచివాలయాలలో విఆర్ఓల వద్ద ఉన్న ఎస్సీ కులాల జాబితాను సరిచేయడానికి అవకాశం ఉందని కులం పేరు తప్పుగా నమోదైతే సరిచేసుకోవాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నేదరపల్లి జయరాజు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాలలో వీఆర్వోల వద్ద ఎస్సీ కులాల జాబితా అందించడం జరిగినది. ఆ కులాల జాబితాలో మీ కులం పేరు తప్పుగా నమోదైతే సరిచేసుకునే అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు గత నెల ఆగస్టు 1వ తేదీన ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిగా చేసుకోవచ్చని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 7గురు జడ్జీలతో కూడిన తీర్పు వెలబడడంతో ఆ తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిషన్ వేయడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ కులాల జాబితాలను ప్రతి సచివాలయంలో గ్రామ విఆర్వోలకు అందజేయడమైనది కావున గ్రామాల్లో ఉన్న మాదిగలు అనుబంధ కులాలు అందరు కూడా స్థానిక గ్రామ సచివాలయం వీఆర్వో వద్ద ఉన్న ఎస్సీ కులాల జాబితాలో మీ కులం సక్రమంగా ఉందా లేదా తెలుసుకొని వెంటనే సరి చేసుకోగలరు. లేదంటే 2025ఫిబ్రవరి నుండి అమలైయ్యే ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ దాని అనుబంద కులాలకు అందకుండా పోయే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ఎస్సీ సామజిక ప్రజలు సచివాలయాలలో విఆర్వోల వద్ద ఉన్న ఎస్సీ కులాల జాబితాను ఆయా



గ్రామాల మాదిగలు అనుబంధ కులాల అందరూ ఒకసారి సరిచూసుకోవాలని కోరుచున్నాను. 30వ తేదీ గడువు ముగుస్తుంది కావున షెడ్యూల్ కులాలు 59 ఉపకులాలకు సంబంధించిన భవిష్యత్తుతో కూడినటువంటి అంశమై ఉన్నది. కావున తక్షణమే సద్వినియోగం చేసుకొనగలరని కోరుచున్నాను.

## నెల్లూరులో జరుగుతున్న సిపిఎం

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

– సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు




**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 29**

కందుకూరు పట్టణంలో సిపిఎం పార్టీ సభ్యుల విస్తృత సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ఎం మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి ఒకటి రెండు మూడు తేదీల్లో నెల్లూరులో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సిపిఎం శ్రేణులు పాల్గొంటారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ప్రజలపై పడుతున్న భారాలు వాటి మీద చర్చ జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై తీసుకుని కార్యక్రమాల్ని ఈ రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు ఈ రాష్ట్ర మహాసభలు జయప్రదం కొరకు కృషి చేయాలని ఆర్థికంగా తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. అదే సందర్భంగా ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో బిజెపి కేంద్రమంత్రి అమీషా అంబేద్కర్ పైన రాజ్యాంగం పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమాలు జరుగుతున్నాయని అందరూ పాల్గొనాలని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక మార్పులు జరుగుతున్నాయని వామపక్షాలు ముందు భాగాన ఉంటున్నాయని తెలిపారు. సిపిఎం శ్రేణులు ప్రజలకు దగ్గరగా ఉండాలని ఈరోజు ప్రజలపై జరుగుతున్న సైదాంతిక దాడిని ప్రజలకు వివరించి చెప్పాలని వాళ్లకు చైతన్యవంతులు చేయాలని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ గత కార్యక్రమాలను సమీక్షించి రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పని చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించుకుని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కే మున్వర్ సుల్తానా, సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ఎస్.కె మల్లిక, జనార్ధన కాలనీ శాఖ కార్యదర్శి ఎం పద్మ, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ మాజీకౌన్సిలర్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి వెంకట్రావు, ఎస్ పవన్ కుమార్ డి ఎం రాయుడు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులుగా మరోసారి అప్పిసెట్టి ఉదయ్ శంకర్





**గిద్దలూరు, పెన్ పవర్ డిసెంబర్ 29**

భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ కమిటీ అధ్యక్ష పదవిని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మరోసారి కైవసం చేసుకున్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యావర్గ సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నిక మునుపెన్నడూ లేనిరీతిలో రసవత్తరంగా, ఉత్కంఠ భరితంగా సాగింది. అప్పిశెట్టి ఉదయ్ శంకర్, కొప్పుల నరసింహులు పోటీపడగా ఉదయ్ శంకర్ విజయం సాధించి మరోసారి పట్టణ కమిటీ అధ్యక్ష పదవిని పొందారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా రెడ్డి మల్లా రెడ్డి వ్యవహరించారు. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ మైనార్టీ అధ్యక్షులు డి నజీర్,పట్టణ మైనార్టీ జనరల్ సెక్రటరీ డి నజీర్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు రా చర్ల కాసులు, జిల్లా ఒ బి సీ ప్రధాన కార్యదర్శి బాదుళ్ళ పాల్గొన్నారు.

